హృదయోపదేశము
హృదయోపదేశము అను ఆధ్యాత్మిక బైబిలు సత్యాలు మీ ఆత్మీయ యాత్రలో తోడ్పడగలవని మేము కోరుతున్నాము.
Email: info@wisdomfortheheart.in | Web : www.wisdomfortheheart.in

ప్రభువా, ఉజ్జీవమును పంపుము

నెహెమ్యా – 13 వ భాగము

నెహెమ్యా 8 అధ్యాయాలు

ఉపోద్ఘాతము

ఒక పేరులేని రచయిత ఈ క్రింది మాటలు వ్రాశాడు:

చరిత్రలో మన కాలము యొక్క విరుద్ధ స్వభావము ఏమనగా .....

మనము ఎక్కువ ఖర్చు చేస్తాము కాని తక్కువ కలిగియున్నాము; మనము ఎక్కువగా కొంటాము కాని తక్కువగా ఆనందిస్తాము; మనకు పెద్ద ఇళ్లున్నవి కాని చిన్న కుటుంబాలున్నవి;

ఎక్కువ సౌకర్యాలున్నవి కాని తక్కువ సమయమున్నది;

ఎక్కువ ఔషధాలున్నవి – కాని తక్కువ ఆరోగ్యమున్నది;

మనము తక్కువ చదువుతాము కాని ఎక్కువగా టివి చూస్తాము మరియు తక్కువగా ప్రార్థిస్తాము.

మనము మన సంపదలను విస్తరించుకున్నాము కాని మన విలువలను తగ్గించుకున్నాము.

ఇవి ఎత్తైన మనుష్యుల యొక్క కాలాలు కాని చిన్న మనస్తత్వాలు, అసాధారణమైన లాభాలు, కాని లోతులేని సంబంధాలు ఇది ఇద్దరు సంపాదించే కాలము, కాని ఎక్కువ విడాకులు; అలంకరింపబడిన మేడలు కాని, ముక్కలైన కుటుంబాలు మనము జీవితానికి సంవత్సరాలను జోడించాము కాని జీవితాన్ని సంవత్సరాలకు జోడించలేదు;

నేను చదివిన ఒక మాస పత్రికలోని ఒక సంచికలో ఇలా ఉంది.

ఉత్సహించేది ఎంతో ఉంది. అమెరికా వారమైన మనము డబ్బుతో ఏదైనా కొనగలగు విధంగా మన సంపదను రెట్టింపు చేసుకొన్నాము. మనలో ఒక వ్యక్తికి రెండు కార్లున్నాయి మరియు తినదగిన దానికంటె ఎక్కువ ఆహారమున్నది. మనకు ప్రపంచవ్యాప్త అంతర్జాలమున్నది, క్రీడా వాహనాలున్నవి, మరియు పిలుపు గుర్తింపు ఉన్నది. క్రొత్త మందులు మన కణితిలను నయము చేయుచున్నవి మరియు మన ఆయుష్యును పెంచుచున్నవి. అయినను, అదే సమయంలో మన విడాకుల సంఖ్య రెట్టింపైనది. యువకుల ఆత్మహత్యలు అధికమైనవి. నేరాల సంఖ్య నాలుగింతలైనది. పెళ్లికాకముందే పిల్లలను కనే వారి సంఖ్య ఆరింతలుగా పెరిగినది, ఇరవై సంవత్సరాల క్రితం పెళ్లి చేసుకొనకుండా సహజీవనము చేసేవారి సంఖ్య 5,0000 ఉండెను, అది ఇప్పుడు 40,00000 కు పెరిగింది.

మన నైతిక విలువలు పడిపోవుటచే మన ఆర్థిక సమృద్ధి మీరు గుజ్జుగా మారి పోయినది. ఒక రాజనీతి నాయకుడు ఈ సమస్యను గూర్చి సరిగ్గా చెప్పాడు. అదేమనగా,

మన భౌతిక వస్తువుల సంపద ఏ కాలంలో కూడా లేనంత అపారంగా పెరిగి పోయినది కాని అంతే స్థితిలో జీవితాలు శూన్యమైపోయినవని భావించే ప్రజల సంఖ్య పెరిగి పోయినది.

ఇలాంటి సమయంలో యేసు క్రీస్తు అను విమోచకుని ద్వారానే ఈ సమస్యలన్ని పరిష్కరింపబడతాయని మైకు

పట్టుకొని చెప్పాల్సిన సంఘము యొక్క స్వరము మూగబోయినది.

అనేక వేల మంది సంఘాలకు, సభలకు వచ్చే చిత్రాలను మరియు వీడియోలను గూర్చి ఒక రచయిత అందరికి పంపించాడు. దీనిపై ఒక సేవకుడు ఇలా వ్యాఖ్యానించాడు.

> ఇక్కడ మంట లేదు మరియు అగ్ని గంధకాలు లేవు బైబిల్ ను నొక్కిచెప్పుట లేదు. కేవలము ఆచరణాత్మకమైన, చమత్కారపు ప్రసంగాలు మాత్రమే.

మరియొక సంఘకాపరి ఇలా అన్నాడు.

> మన సంఘాలలోని ఆరాధన కార్యక్రమాలు ఒక క్రమములేని భావాలను కలిగియున్నవి. ప్రజల పాపాన్ని గద్దించుట నీవు వినవు వారిని ఆనందింపజేయుటే అక్కడ గల లక్ష్యము.

మరియొక కాపరి ఇలా అన్నాడు.

> మన జవాబు దేవుడే – మనము ఆయనను వెనకాల విడిచి పెడతాము అయినను అది మనకు భారము కాదు. ఆడంబరమైన బాషలలో మాట్లాడుట లేదు మరియు అభినందన మాటలు లేవు. అగ్ని లేదు మరియు అగ్ని గంధకాలు లేవు. మన సంఘకాపరి 'హ' అనే అక్షరము కూడా ఉపయోగించడు. దానిని తేలికపాటి సువార్తయని పిలుస్తారు. అది పాత కాలపు మతము వంటి రక్షణనే కలిగియున్నది గాని మూడంతలకంటె తక్కువ దోషముగలదైయున్నది.

మరియొక వ్యక్తి ఇలా అన్నాడు, ప్రసంగాలు తగినవిదంగా ఉన్నవి, ఆశాజనకంగా ఉన్నవి, అన్నిటికంటె ముఖ్యంగా చిన్నగా ఉన్నవి. పాపము గూర్చి ఎక్కువగా చెప్పుట లేదు. అది ఆదునీకరించబడినది, మర్యాదగలదిగా మరియు స్నేహపూర్వకమైన సంభాషణయైయున్నది.

కావున మన నేటి సంఘాల లక్ష్యము మనుషులను సంతోష పెట్టుటయేగాని దేవున్ని సంతోష పెట్టుట కానట్టుగా కనబడుచున్నది. ఇదే నిజమైతె మనము ఆరాధించేది నిజమైన జీవముగల దేవున్ని కాదుగాని దేవుళ్లను ఆరాధిస్తున్నాము. మానవుడైన దేవున్ని సంతోషపెట్టుటకే, సంతృప్తిపరచుటకే మరియు అతని ఇష్టము ప్రకారము చేయుటకే సంఘము ప్రయత్నించుచున్నది.

ఈ మధ్యే నేనొక సంఘము యొక్క నినాదాన్ని విన్నాను, అదేమనగా "మేము చేయునదంతయు మీ కొరకే". నా స్నేహితులారా, సంఘము చేయునదంతయు మీ కొరకు కాదు గాని లేదా నా కొరకు కాదు గాని అది చేయునదంతయు దేవుని కొరకైయుండాలి.

దేవుని కొరకు మనము చేయునది స్వార్థముతో చేయకూడదు కాని దాసునివలె చేయాలి. దేవుని కుమారుడైన యేసు క్రీస్తు యొక్క సువార్తను వ్యాపింపజేసే సేవ కొరకు మనలను మనము సమర్పించుకోవాలి. మానవుడు స్వభావరీత్యా పాపియైయుండి నరకానికి పాత్రుడైయున్నాడనే సత్యాన్ని గ్రహించిన వారముగా ఉండాలి.

యేసు క్రీస్తు యొక్క మరణము, సమాది మరియు పునరుత్థానము యొక్క సువార్తలోనే సంఘము జవాబును కలిగియున్నది. నశించిపోవుచున్న వారిని రక్షించు నిమిత్తము మనము ఆ సువార్తను లోకంలో ప్రకటిస్తున్నాము. అంతే గాని ప్రజలను సౌకర్యవంతులుగా చేయుట మన పనికాదు; ఈత ఎలా నేర్చుకోవాలో పాఠాలు చెప్పుట కాదు; నీటిని ఎలా వాడుకోవాలో చిట్కాలు ఇచ్చుట కాదు. రక్షకుని యొద్దకు వారు రానియెడల, వారు మునిగి మరణించుదురని వారికి మనము చెప్పాలి.

ఆ సందేశాన్ని చెప్పుటకు సంఘము యొద్ద నైతిక ధైర్యము లేదు. అది ప్రజలను అసౌకర్యవంతులుగా చేయుచున్నది. సంఘమునైతిక విలువలను కోల్పోయింది. కావున, మన కాలంలో, విశ్వాసియొక్క భౌతిక వాదము లోకానికి అనుగుణంగా ఉన్నది. విశ్వాసియొక్క విశృంఖలత్వము మరియు అవిశ్వాసము లోకాన్ని తలపింపజేయుచున్నది. స్వార్ధపరుడైన విశ్వాసి లోకాన్ని తన ద్వారా అద్దం వలె చూపిస్తున్నాడు. విశ్వాసియొక్క విలువలు మరియు ప్రణాళికలు లోకము వంటివే.

ప్రియ దేవుని ప్రజలారా, మన తరానికి జవాబు చెప్పే యోగ్యత సంఘానికి లేకుండా పోయింది. సంఘము ఉజ్జీవింపబడాలి.

కావున యెరూషలేము ప్రజలు ఇలాగే ఉండిరి. వారు ప్రాకారమును నిర్మించుట పూర్తి చేశారు. వారు గోడల వెనక మరియు ద్వారాల వెనక క్షేమంగా ఉన్నారు. కాని యెరూషలేములో ఒక ఆత్మీయ శూన్యత ఉన్నది. వారికి అన్ని ఉన్నవి కాని అబ్రాహాము ఇస్సాకు యాకోబుల దేవునితో సంబంధము లేదు.

మీరోక ఉజ్జీవ సభకు రావాలని మిమ్ములను ఆహ్వానించుచున్నాను. అది నెహెమ్యా 8వ అధ్యాయములో ఉంది.

ఉజ్జీవానికి ఆరు మూలాలు

ఈ అధ్యాయము మనము చదువు చుండగా, ఉజ్జీవానికి కావలసిన నిజమైన ఆరు మూలాలను లేదా లక్షణాలను మీకు తెలియజేయాలని అనుకొంటున్నాను.

అయితె, ఈ ఉజ్జీవము అవిశ్వాసులకు సంబంధించినది కాదు. ఎఫెస్సీ 2:1 ప్రకారము అవిశ్వాసులు వారి అపరాదముల చేత పాపముల చేత చచ్చిన వారైయున్నారు. అనగా వారి ఆత్మ తిరిగి జన్మించలేదు. వారు ఆత్మీయంగా మరణించారు. వారికి ఉజ్జీవము అవసరము లేదు ఎందుకనగా మరణించిన శవాన్ని నీవు ఉజ్జీవింపజేయలేవు.

అపస్మారక స్థితిలో ఉన్నవాన్ని, కోమాలోనికి వెళ్లి పోయినవానిని, నీటిలో ఉండి కొంతవరకు గాలి అందని వానిని మనము ఉజ్జీవింపజేయవచ్చును. గుండె కొట్టుకొనుట తగ్గిపోయి మళ్లీ పూర్వ స్థితికి వచ్చే అవకాశము ఉన్నవానిని మరలా బ్రతికించవచ్చును. ఎందుకనగా వాడు పూర్తిగా మరణించలేదు.

కావున ఉజ్జీవముతో అవిశ్వాసికి ఎలాంటి సంబంధము లేదు; ఉజ్జీవమనునది అవిశ్వాసివలె జీవిస్తున్న విశ్వాసిని హెచ్చరించుటమైయున్నది. వారి హృదయము దేవుని కొరకు కొట్టుకొనకుండా ఆగి పోయినది. దేవుని కొరకైన వారి ఆప్యాయతలు చల్లగా మారి పోయినవి. వారు మరలా బ్రతికింపబడాలి మరియు ఉజ్జీవింపబడాలి.

"దేవా మమ్మును మరలా ఉజ్జీవింపజేయవా" అని దావీదు ప్రార్ధేయపడినట్లుగా మనము దేవున్ని అడుగుదామా ?

కీర్తన 119:33,34,37 లో దావీదు ప్రార్థించినట్లుగా మనము ప్రార్థించుదామా.

యెహోవా, నీ కట్టడలను అనుసరించుటకు నాకు నేర్పుము ..... నీ ధర్మ శాస్త్రమును అనుసరించుటకు నాకు బుద్ధి దయచేయుము అప్పుడు నా పూర్ణ హృదయముతో నేను దాని ప్రకారము నడుచుకొందును. ..... నీ మార్గములలో నడుచుకొనుటకు నన్ను బ్రదికింపుము.

నెహెమ్యా కాలములో గొప్ప ఉజ్జీవము ప్రారంభమైనది. మరియు అది ఏ ఉజ్జీవమైనను మొదటి మూలముచే ప్రారంభమైనది.

1. లేఖనముల కొరకు ఆకలి కలిగియుండులో నిజమైన ఉజ్జీవము బయలుపడినది (8:1-5)

నెహె 8:1 చూడండి.

ఏడవ నెల రాగా ఇశ్రాయేలీయులు తమ పట్టణములలో నివాసులైయుండిరి. అప్పుడు జనులందరును ఏక మనస్కులై, నీటి గుమ్మము ఎదుటనున్న మైదానమునకు వచ్చి – యెహోవా ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించిన మోషే ధర్మశాస్త్ర గ్రంథమును తెమ్మని ఎజ్రా అను శాస్త్రితో చెప్పగా ఈ సమయానికి వృద్ధుడై పోయిన ఎజ్రా మరలా ప్రత్యక్షమగుటను మీరు గమనించారా? అతడు కొన్ని సంవత్సరాల క్రితం ఒక గుంపు ప్రజలను యెరూషలేముకు నడిపించాడు, వారు మందిరాన్ని తిరిగి నిర్మించారు. ఇప్పుడు ఎజ్రా ప్రసింగించువానిగా మరియు దర్మ శాస్త్రాన్ని అనువదించి దానిని అన్వయించువానిగా కనబడుచున్నాడు.

కాని ఇప్పుడు దేవుడు వారి దేశానికిచ్చిన గ్రంథాన్ని యెరూషలేము ప్రజలు అడుగుటకు మనము చూస్తున్నాము. ''గ్రంథమును తెండి'' అని వారు ముక్త కంఠముతో అరుస్తున్నారు.

ఒక వ్యక్తియైనను, ఒక గుంపు ప్రజలైనను, ఒక కుటుంబమైనను లేదా ఒక సంఘమైనను లేఖనాలను కోరుకొనిన యెడల, ఉజ్జీవము త్వరగా లేచును.

ఒక భారతీయుడు తన దగ్గర జరిగే ఉజ్జీవాన్ని గూర్చి తన స్నేహితునికి తన వచ్చిరాని ఇంగ్లీషు భాషలో వ్రాస్తూ "మాకు ఇక్కడ గొప్ప రిబైబిల్ (re-Bible) సంభవించుచున్నది" అని వ్రాశాడు.

అతడు సరిగ్గానే వ్రాశాడు. వారు దేవుని వాక్యాన్ని వినుటకు, చదువుటకు, మరియు నేర్చుకొనుటకు ఆకలి కలిగియుండిరి. బైబిల్‌ను చదివి విన్నప్పుడే ప్రజలలో నిజంగా ఉజ్జీవము సంభవిస్తుంది.

8:2-4 చదువుదము.

యాజకుడైన ఎజ్రా యేడవ మాసము మొదటి దినమున చదవబడుదాని గ్రహింప శక్తిగల స్త్రీ పురుషులు కలిసిన సమాజమంతటి యెదుటను ఆ ధర్మశాస్త్ర గ్రంథము తీసికొనివచ్చి నీటి గుమ్మము ఎదుటనున్న మైదానములో ఉదయము మొదలుకొని మధ్యాహ్నము వరకు నిలుచున్న ఆ స్త్రీ పురుషులను, తెలివితో వినగలవారికందరికిని చదివి వినిపించుచువచ్చెను. ఆ జనులందరు ధర్మశాస్త్ర గ్రంథమును శ్రద్ధతో వినిరి. అంతట శాస్త్రియగు ఎజ్రా ఆ పనికొరకు కఱ్ఱతో చేయబడిన యొక పీఠము మీద నిలుచుండెను; (యాజకులందరు అతని ప్రక్కన నిలుచున్నారు)

పాత నిబంధనలోని ధర్మశాస్త్రమైన మొదటి ఐదు పుస్తకాలను ఎజ్రా చదువుచుండగా ఆరు గంటలుగా వారు విన్నారు.

5వ వచనములో ఇలా ఉంది,

అప్పుడు ఎజ్రా అందరికంటె ఎత్తుగా నిలువబడి జనులందరు చూచుచుండగా గ్రంథమును విప్పెను. విప్పగానే జనులందరు నిలువబడిరి.

వారు ఆరు గంటలు నిలుచొని విన్నారు. ఇలా ఒక వారము పాటు జరుగును. దేవుని వాక్యాన్ని వినుటకు వారికి ఎలాంటి ఆసక్తి వారిలో ఉన్నదో ఊహించుడి.

2. రెండవ మూలమేమనగా దేవుని పట్ల గౌరవార్థమైన వైఖరి ఉండుట. (8:6)

6 వ వచనాన్ని చూడండి.

ఎజ్రా దేవుడైన యెహోవాను స్తుతింపగా .....

దేవుని యొక్క ఘనతను, శర్వ శక్తిని బట్టి ఎజ్రా దేవున్ని స్తుతించారు.

నీవు మానవున్ని దేవునిగా కలిగియుంట, నీకు ఉజ్జీవము ఉండదు. ఈ చిన్న దేవుడు. బెదిరింపబడతాడు మరియు లంచము తీసుకొంటాడు. ఈ చిన్న దేవుడు నీ కోరికలను తీర్చుటకు సిద్ధంగా ఉంటాడు. మనము అర్థము చేసుకొనదగిన దేవుడు మర్మాత్మకంగా ఉండడు లేదా భావాతీతముగా ఉండడు. ఈ బలహీనుడైన మానవ దేవుడు తన సృష్టితో సమానంగా ఉన్నాడు.

నీకు ఉజ్జీవం కావాలంటె, నీకు గొప్ప దేవుడు కావాలి.

యెషయా 40:15 నుండి యెషయా ప్రవక్త తన దేవున్ని ఎలా వర్ణించాడో చూడండి.

జనములు చేదనుండి జారు బిందువుల వంటివి. జనులు త్రాసు మీది దూళివంటివారు. ద్వీపములు గాలికి ఎగురు సూక్ష్మరేణువులవలెనున్నవి.

18వ వచనము

కావున మీరు ఎవనితో దేవుని పోల్చుదురు? ఏ రూపమును ఆయనకు సాటి చేయగలరు ?

22, 23 వచనాలు

ఆయన భూమండలము మీద ఆసీనుడైయున్నాడు దాని నివాసులు మిడతలవలె కనబడుచున్నారు. ఒకడు తెరను విప్పినట్లు ఆయన ఆకాశ వైశాల్యమును వ్యాపింపజేసెను

ఒకడు గుడారమును చేసినట్లు ఆయన దానిని నివాస స్థలముగా ఏర్పరచెను. రాజులను ఆయన లేకుండ చేయును. భూమియొక్క న్యాయాధిపతులను మాయా స్వరూపులుగా చేయును.

25, 26 వచనాలు

నీవు ఇతనితో సమానుడవని మీరు నన్నెవనికి సాటి చేయుదురు? అని పరిశుద్ధుడు అడుగుచున్నాడు. మీ కన్నులు పైకెత్తి చూడుడి వీటిని ఎవడు సృజించెను వీటి లెక్కచొప్పున వీటి సమూహములను బయలుదేరజేసి వీటన్నిటికిని పేరులు పెట్టి పిలుచువాడే గదా. తన అధిక శక్తి చేతను తనకు కలిగియున్న బలాతిశయము చేతను ఆయన యొక్క టియైనను విడిచిపెట్టడు.

28-31

నీకు తెలియదా? నీవు నినలేదా? భూదిగంతములను సృజించిన యెహోవా నిత్యుడగు దేవుడు ఆయన సొమ్మసిల్లడు అలయడు ఆయన జ్ఞానమును శోధించుట అసాధ్యము. సొమ్మసిల్లిన వారికి బలమిచ్చువాడు ఆయనే శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేయువాడు ఆయనే. బాలురు సొమ్మసిల్లుదురు అలయుదురు యౌవనులు తప్పక తొట్రిల్లుదురు యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు వారు పక్షిరాజువలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడిచిపోవుదురు.

ఒక క్షణం ఆగండి, మన మందరము ఎక్కువగా 31వ వచనాన్నే చూస్తాము. "సరే ప్రభువా, ఈ రోజుకు నీ బలాన్ని కొంత నాకు దయచేయుము".

కాదు! దేవుని కనికరము కొరకు ఎదురు చూచువారు బలమును వెదకి కనుగొంటారని యెషయా చెప్పుచున్నాడు. "ఎదురు చూచుట" అనే పదము దేవుని గుణలక్షణాన్ని ధ్యానించుటను సూచిస్తున్నది; ఆయన యొక్క గుణలక్షణాలను విస్వసించుట, ఆయన యొక్క శక్తిపై మరియు అనుగ్రహముపై ఆధారపడుట బలమివ్వబడిన విశ్వాసి దేవున్ని అర్థము చేసుకొనిన వ్యక్తియని యెషయా చెప్పుచున్నాడు.

మానవున్ని దేవునిగా ఆరాధించే విశ్వాసులకు వంట గ్యాసు లేక పోవును కాని యెషయా 40వ అధ్యాయంలో వర్ణించినట్లుగా దేవుని గొప్ప లక్షణములను ధ్యానించువారు ఏమి ఉన్నను లేకున్నను ప్రతి రోజు దేవుని బలమును కలిగియుంటారు.

ఉజ్జీవమనునది లేఖనాలపట్ల ఆకలి కలిగి యుండుట ద్వారా మరియు దేవుని గొప్ప లక్షణాలను ధ్యానించుట ద్వారా కలుగును.

నెహెమ్యా 8:6 చూడండి.

..... జనులందరు తమ చేతులెత్తి - ఆమేన్ ఆమేన్ అని పలుకుచు, ...

ఇక్కడ ప్రజలు చేతులెత్తి ఆమేన్ అంటూ దేవున్ని స్తుతించారంటె ఇందులో బాప్టిస్టు వారు ఉన్నారు మరియు పెంతెకోస్తు వారు ఉన్నారు. వీరిద్దరిని కలిపి బాప్టి కోస్తులు అని పిలువవచ్చును.

..... నేలకు ముఖములు వంచి యెహోవాకు నమస్కరించిరి.

ఈ విధంగా ఏ సంఘము వారు ఇప్పుడు చేయుట లేదని నేననుకొంటాను.

వారెలా, తమ గౌరవాన్ని దేవునియెడల బయలుపరిచారని కాదుగాని, అది సంస్కృతి నుండి సంస్కృతికి, ఒక తరము నుండి మరియొక తరానికి వ్యత్యాసము ఉంటుంది.

త్వరలో నేను ఒక పదిహేను రోజుల పాటు ఆఫ్రికాకు వెళ్ల బోవుచున్నాను. నైరోబి; జొహన్నెస్‌బర్గ్, స్వాజిలాండ్ మరియు జింబాబ్వేలలో పన్నెండు సార్లు ప్రసంగించవలసి యున్నది. నేను ఆరాధించు దానికి వేరుగా వారు దేవున్ని ఆరాధించుదురు. వారు చేసే ఆరాధనా విదానాన్ని నేను కనీనము ప్రయత్నము కూడా చేయలేను. వారు ఆరాదిస్తుండగా నేను ఆ ఆరాధన యొక్క ప్రతి క్షణము ఆనందిస్తాను కాని వారివలె చేయలేను.

కావున ఆఫ్రికా, రొమానియ, అమెరికాలోని ప్రజలవలెనే నెహెమ్యా కాలములోని ప్రజలు ఆరాధించారు. 8వ అధ్యాయములో ప్రజలు తమకు దేవుని పట్లగల గౌరవాన్ని చూపించారు; లేఖనాలలోని ప్రజలందరూ దేవున్ని ఎదుర్కొన్నట్లుగానే వీరు కూడా దేవుని సన్నిధిలో తమ ముఖములను నేలకు వంచి శాస్టాంగ నమస్కారము చేశారు.

నీ చేతులు పైకెత్తి, "ఆమేన్" చెప్పాలనుకొంటె, అలాగే చేయవచ్చును. సర్వశక్తుడైన దేవుని యెదుట మట్టి ప్రదేశములోనైనను సాగిలపడి నమస్కరించే మనసు నీకున్నదా?

లేఖనాల కొరకు ఆకలి కలిగియుండి, దేవుని పనట్ల గౌరవమును కలిగియున్న యెడల, ఉజ్జీవము ఏర్పడును.

3. మూడవ మూలమేమనగా బైబిల్ సత్యమును బేషరతుగా అన్వయించుకొనుట (8:8,13)

8వ వచనాన్ని చూడండి.

అటువలెనే వారు దేవుని గ్రంథమును స్పష్టముగా చదివి వినిపించి జనులు బాగుగా గ్రహించునట్లు దానికి అర్థము చెప్పిరి.

"గ్రహించునట్లు" అనే పదాన్ని జాగ్రత్తగా గమనించండి.

అది 2,3,12 వచనాలలో కనబడుచున్నది. వారు ఎందుకు అలా స్పష్టముగా వివరించాలి ?

ఉదాహరణకు జాన్ విక్లిఫ్ గారు గ్రీకు భాష నుండి అనువదించిన మత్తయి 11:28-30 వచనాలను చదువుదము అది మొట్ట మొదట 1382 లో ఇంగ్లీషులోనికి అనుదింపబడినదైయున్నది. అయితె ఇప్పటి ఇంగ్లీషు భాషకు ఆ కాలంలోని ఇంగ్లీషు భాషకు మధ్య ఎంతో బేధము ఉన్నది. కాని మనము ఆ భాషను దాదాపు పూర్తిగా అర్థము చేసుకొనగలము. జాన్ విక్లిఫ్ నుండి ఇప్పటి వారకు ఆరువందల సంవత్సరాలు. ఈ కాలంలో ఇంగ్లీషు భాషలో ఎన్నో మార్పులు వచ్చాయి.

మోషే ధర్మ శాస్త్రమును వ్రాసినప్పటి నుండి నెహెమ్యా కాలము వరకు మధ్య కాలము ఆరువందల సంవత్సరాలు కాదుగాని ఒక వెయ్యి సంవత్సరాలైయున్నది. ఈ ప్రజలు హెబ్రీ భాషను మర్చిపోయారు. వారికి హెబ్రీ హృదయాలు ఉన్నవి కాని బబులోను చెవులు ఉన్నవి. కావున ఆ మాటల అర్థమేమిటో వారు తెలుసుకొనుటకు ఆశ కలిగియుండిరి.

కాని అది సంపూర్ణముగా జరుగలేదు. 13వ వచనం చూద్దాము.

రెండవ దినమందు జనులందరి పెద్దలలో ప్రధానులైనవారును యాజకులును లేవీయులును ధర్మశాస్త్ర గ్రంథపు మాటలు వినవలెనని శాస్త్రియైన ఎజ్రా యొద్దకు కూడివచ్చిరి.

దేవుని వాక్యాన్ని విని దానిని అర్థము చేసుకొని అన్వయించుకోవాలనే ఆశతో వారు ఎజ్రా యొద్దకు వచ్చారు.

మార్కు సువార్తలో, ప్రభువు చేపలను మరియు రొట్టెలను విడదీసి ఐదువేల మందికి భోజనము పెట్టాడు. సృష్టిపైగల తన శక్తిని చూపించి చేపలను మరియు రొట్టెలను సృష్టించాడు. కొన్ని గంటల తరువాతనే, ఒక తుఫానును బట్టి శిష్యులు భయకంపితులై పోయారు. అప్పుడు యేసు నీటిపై నడచుకుంటూ వెళ్లి పోయి పడవలో కూర్చొని గాలిని, తుఫానను గద్దించి ఆపివేశాడు.

మార్కు 6:51, 52 లో ఇలా ఉంది.

..... అందుకు వారు తమలోతాము మిక్కిలి విభ్రాంతి నొందిరి; అయినను వారి హృదయము కఠినమాయెను గనుక వారు రొట్టెలను గూర్చిన సంగతి గ్రహింపలేదు.

అంతకు ముందు ప్రదర్శింపబడిన యేసు యొక్క శక్తిని వారు చూచారు గాని దానిని ఎలా అన్వయించుకోవాలో వారికి తెలియలేదు. కొందరు ప్రతి ఆదివారము సంఘానికి వెళతారు, బైబిల్ ధ్యానాలకు హాజరవుతారు, సభలకు సమావేశాలకు వెళతారు గాని వారి జీవితాలు మాత్రం మారవు.

ప్రియమైన దేవుని ప్రజలారా, బైబిల్‌ను వినుటకు

మరియు గ్రహించుటకు మధ్య ఎంతో వ్యత్యాసమున్నది. వారు దేవుని వాక్యాన్ని విని దానిని గ్రహించుకొని దాని అర్థాన్ని వారి జీవితాలకు అనుగుణంగా అన్వయించుకొనుట ద్వారా ఆ వాక్యము వారి జీవితాలలో అర్థవంతముగా మారినది.

4. ఉజ్జీవానికి గల నాలుగవ మూలమేమనగా పాపాన్ని గుర్తించి పశ్చాత్తాపపడుట. (8:9-12).

9వ వచనాన్ని చూద్దాము.

జనులందరు ధర్మశాస్త్ర గ్రంథపు మాటలు విని యేడ్వ మొదలు పెట్టగా, అధికారియైన నెహెమ్యాయు యాజకుడును శాస్త్రియునగు ఎజ్రాయును జనులకు బోధించు లేవీయులును - మీరు దు:ఖపడ వద్దు, ఏడ్వవద్దు, ఈ దినము మీ దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠిత దినమని జనులతో చెప్పిరి.

వారు దేవుని నియమాలను విని యేడ్చుటకు విలపించుటకు మొదలుబెట్టారు.

మనమెందుకు దేవుని వాక్యాన్ని ప్రక్కకు పెడతామంటె, అది మన ముఖ్య అస్థిత్వాన్నే ఒప్పింపజేసి సవాలు చేయును గనుక హెబ్రీ 4:12 లో ఇలా ఉంది.

ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది.

బ్రిటిష్ నవల రచయితయైన జార్జ్ బెర్నార్డ్ షా యొద్ద ఒక బైబిల్ ఉండెడిది. 1950లో అతడు మరణించుటకు నాలుగు సంవత్సరాలకు ముందు, దానిని అతడు వేలం వేయు వారికి అమ్మాడు, వారు దానిని బెర్నార్డ్ షా మరణించిన తరువాత యాభై డాలర్లకు అమ్మేశారు. దానిని అమ్మడానికి గల కారణాన్ని అతడు ఆ బైబిల్ యొక్క ముందు పుటపై ఇలా వ్రాశాడు.

ఈ పుస్తకము ఒక అత్యంత కోరదగని ఆస్తి ..... నేను దీని నుండి తప్పక విడిపింపబడాలి. దీనిని నిజంగా నా ఇంట్లో భరించలేను.

బైబిల్ ఒక చొచ్చుకొనిపోయే ఖడ్గమైనందున అది అతని హృదయమును చీల్చివేయుట ద్వారా అ దోషభావమును అతడు భరించలేక పోయాడు.

కావున నెహెమ్యా లేచి నిలుచొని ఏడ్చుట ఆపి ఆనందించాలని ప్రజలకు చెప్పాడు. అది గుడారాల పండుగా ప్రారంభమయ్యే కాలము. 10-12 వచనాలకు చూడుము.

మరియు అతడు వారితో ఇట్లనెను - పదండి, క్రొవ్విన మాంసము భక్షించుడి, మధురమైన దాని పానము చేయుడి, ఇది వరకు తమకొరకు ఏమియు సిద్ధము చేసుకొనని వారికి వంతులు పంపించుడి. ఏలయనగా ఈ దినము మన ప్రభువునకు ప్రతిష్ఠితమాయెను, మీరు దు:ఖ పడుడి, యెహోవాయందు ఆనందించుటవలన మీరు బలమొందుదురు. అలాగున లేవీయుల జనులందరిని ఓదార్చి - మీరు దు:ఖము మానుడి, ఇది పరిశుద్ధ దినము, మీరు దు:ఖపడకూడదని వారితో అనిరి. ఆ తరువాత జనులు తమకు తెలియజేయబడిన మాటలన్నిటిని గ్రహించి, తినుటకును త్రాగుటకును లేని వారికి ఫలాహారములు పంపించుటకును సంభ్రమముగా ఉండుటకును ఎవరి యిండ్లకు వారు వెళ్లిరి.

5. ఉజ్జీవానికి చివరి మూలమేమనగా ఆనందించే వైఖరిని కలిగియుండుట (8:14-17).

ఒక వంద సంవత్సరాల క్రితము మాత్యూ హెన్రీ గారు ఇలా వ్రాశారు.

పరిశుద్ధ సంతోషము మన విధేయతా చక్రాలను నూనెవంటిది.

యెరూషలేము ప్రజలు ఎలా విధేయులయ్యారో గమనించారా? 14-17 వచనాలను చూడండి.

యెహోవా మోషేకు దయచేసిన గ్రంథములో చూడగా, ఏడవ మాసపు ఉత్సవకాలమందు ఇశ్రాయేలీయులు వర్ణశాలలో నివాసము చేయవలెనని వ్రాయబడియుండుట కనుగొనెను. మరియు వారు తమ పట్టణములన్నిటిలోను యెరూషలేములోను ప్రకటన చేసి

తెలియజేయ వలసిన దేమనగా – మీరు పర్వతమునకు పోయి ఒలీవ చెట్ల కొమ్మలను అడవి ఒలీవ చెట్ల కొమ్మలను గొంజి చెట్ల కొమ్మలను ఈతచెట్ల కొమ్మలను గుబురుగల వేరు వేరు చెట్లకొమ్మలను తెచ్చి, వ్రాయబడినట్లుగా పర్ణశాలలు కట్టవలెను. ఆ ప్రకారమే జనులు పోయి కొమ్మలను తెచ్చి జనులందరు తమతమ యిండ్ల మీదను తమ లోగిళ్లలోను దేవమందిరపు ఆవరణములోను నీటి గుమ్మపు వీధిలోను ఎఫ్రాయీయు గుమ్మపు వీధిలోను పర్ణశాలలు కట్టుకొనిరి. మరియు చెరలో నుండి తిరిగి వచ్చినవారి సమూహమును పర్ణశాలలు కట్టుకొని వాటిలో కూర్చుండిరి. నూను కుమారుడైన యెహోషువ దినములు మొదలుకొని అదివరకు ఇశ్రాయేలీయులు అలాగున చేసియుండలేదు; అప్పుడు వారికి బహు సంతోషము పుట్టెను.

అరణ్యములో గూండా వారు చేసిన ప్రయాణాన్ని గుర్తు చేసుకొనుటకు చిన్న చిన్న గుడారాలు కట్టుకొని అందులో కొంత సమయము గడుపుడని దేవుడు వారికి చెప్పాడు.

అదంత అర్థాన్నిచ్చుట లేదు. కొత్తగా కట్టబడిన పట్టణ ప్రాకారములోపల వారు వారి ఇళ్లను మరలా నిర్మించు కొనవలెను. కాని "పర్ణశాలలను కట్టండి" అని దేవుడు వారికి చెప్పాడు.

కావున "మేము పర్ణశాలలను కడతాము."

అప్పుడేమి జరుగునో ఊహించండి. అక్కడ గొప్ప ఆనందము వెల్లివిరిసినది.

వాక్యాన్ని గ్రహించుట ద్వారా అది విధేయతకు నడిపించినది విధేయత గొప్ప ఆనంధానికి నడిపించినది.

అన్వయించుకొనుట – ఉజ్జీవము ఏర్పడినప్పుడు

దీనిని మనము అన్వయించుకొందము. ఉజ్జీవము ఏర్పడినప్పుడు, కనీసము నాలుగు సంగతులు జరుగుతాయి.

1. మొదటిదేమనగా, పశ్చాత్తాపముతో నెపములు తొలగిపోవును.

1992 లో, టెక్సాస్ యొక్క విద్యా శాఖవారు ప్రభుత్వ పాఠశాలల నిమిత్తము కొత్త చరిత్ర పుస్తకాలను సమీక్షించి దృవీకరించారు. ఆ పుస్తకాలను కొంత మంది తల్లి దండ్రులు జాగ్రత్తగా పరిశీలిస్తే అందులో 230 పొరపాట్లు దొరికాయి. అవేవనగా నెపోలియన్ నాటర్లూ యుద్ధంలో గెలిచాడు, అధ్యక్షుడైన ట్రూమాన్ కొరియాపై ఆటమ్‌బాంబు వేశాడు, 1950లో జెనరల్ డగ్లస్ మెకార్దర్ కమ్యూనిష్టుల వ్యతిరేక దండయాత్రను నడిపాడు.

ఈ పొరపాట్లను సరిచేయుటకు టెక్సెస్ యొక్క విద్యా శాఖ అధికారులు ఆ పుస్తకాలను మరలా చదివారు. అప్పుడు పిల్లల తల్లిదండ్రులు కనుగొనిన 230 పొరపాట్లకంటె ఎక్కువ పొరపాట్లను వారు కనుగొన్నారు. అది పూర్తిగా నిర్ధారింపబడు వరకు తల్లిదండ్రులు మరెక్కువగా అనగా మొత్తం 5200 పొరపాట్లను కనుగొన్నారు. ఈ పుస్తకాలు ప్రెంటిస్-హాల్, హాటన్ మెఫ్లిన్, రినెహార్ట్ మరియు విన్‌స్టన్ చే ప్రచురింపబడినవి.

ఇంతటి పొరపాట్లు చేసినందుకు ఆ పబ్లిషర్స్ ఎలా ప్రతిస్పందించారో తెలుసా? "ఈ పొరపాట్లు తప్ప మేము ఇంత వరకు చేసిన వాటిలో ఇవే శ్రేష్టమైన పుస్తకాలు" అని వారు వాదించారు.

ఉజ్జీవాన్ని కోరుకొనే విశ్వాసి నెపములు చెప్పుట మానివేసి తన పాపమును యదార్థముగా ఒప్పుకొనును. పశ్చాత్తాపముతో నెపములు తొలగిపోవును.

2. రెండవదిగా, దానునివలె తగ్గింపు ఉన్న యెడల స్వార్థము ఉండదు.

3. మూడవదిగా, సమర్పణ ఉన్నయెడల రాజీపడుదోరణి ఉండదు.

నేను పశ్చాత్తాపపడ్డాను మరియు ప్రయత్నించాను అపజయము పొందాను ప్రయత్నించాను" అని నీవు చెప్పవచ్చును.

ఉజ్జీవము నిలిచియుండదు.

1900 కాలంలో సువార్తికుడైన బిల్లి సండెను ఎవరో ఒకరు ఉజ్జీవము ఎల్లప్పుడు ఉంటుందా అని అడిగారట. అప్పుడు అతడు ఈ క్రింది విదంగా చెప్పాడట.

లేదు, మనము చేసిన స్నానము ఎల్లప్పుడు ఉండదు కదా, కాని సంధర్భాన్ని బట్టి చేయుట మంచిది.

నీకు స్నేహితులు కావాలంటె, బహుషా నీవు ప్రతిరోజు స్నానము చేయవలసియుండును; నీకు సహవాసము కావాలంటె, నీకు ప్రతిరోజు ఉజ్జీవము కావాలి.

4. చివరగా, వాక్యాన్ని ధ్యానించినయెడల, ఆత్మ సంతృప్తి ఉంటుంది.

నీవు ఇలా చెప్పవచ్చును "ఓ, కాని దేవుని కొరకు నా ప్రేమ పొంగి పొర్లుచున్నది; అది వచ్చి పోవుచున్నట్టుగా కనబడుచున్నది. దేవుని కొరకైన నా భక్తి మరియు ఆప్యాయత నా పాపము చేత మరియు కృంగుదల చేత ప్రభావితము చేయబడినది."

నాకు తెలుసు, అపోస్తలుడైన పౌలు రోమా 7వ అధ్యాయములో చెప్పినట్టుగా "నేను చేయకూడదనుకొన్నిది చేస్తున్నాన్నారు, నేను చేయాలనుకొనినవి చేయుటలేదు .... నేనెంత దౌర్భాగ్యుడను.

ఎవరో ఒకరు ఈ విధంగా చెప్పారు.

పగిలిపోయిన కుండను నీటితో నింపి పెట్టడము ఎలాగనగా నిరంతరము పైపుతో అందులోనికి నీళ్లను పంపించడమే.

ఉజ్జీవము కావాలంటె :

- గౌరవము మరియు ఆరాధనతో దేవున్ని సమీపించాలి.
- నీవు నేర్చుకొన్నదానిని అన్వయించుటకు ఇష్టపడాలి.
- పశ్చాత్తపపడు, ప్చాత్తాపపడు, మరింకా పశ్చాత్తాపపడుము.
- విధేయత ఆనందానికి నడిపించునని తెలుసుకొనుము.

ఇదెప్పుడు ఇదే క్రమములో ఉండును.

దేవుని వాక్యమనే నీటి పంపు క్రింద, దేవుని ఆత్మ క్రింద దేవుని జ్ఞానము క్రింద మరియు దేవుని ప్రజల సహవాసము క్రింద నిరంతరము ఉందుము.